మంత్రులకు ఆహ్వానం అందజేత



మంత్రి సీతక్కకు ఆహ్వానం అందజేసి సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

అల్విన్‌కాలనీ: ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన ఐఎన్‌టీయూసీ అఫ్లిలేటెడ్‌ యూనియన్‌ కాన్ఫరెన్స్‌ సమావేశాన్ని రవీంద్రభారతిలో నిర్వహించనున్నారు. సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ గౌడ్‌, రాష్ట్ర పంచాయతీ రాజ్‌ శాఖ మంత్రి సీతక్కకు గురువారం సెక్రటేరియట్‌లో ఆహ్వానపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్‌ సెక్రటరీ వి.భాస్కర్‌ రెడ్డి, రాష్ట్ర ఆఫీస్‌ బేరర్‌ ఎరగాని నాగన్నగౌడ్‌, విజయ్‌ కుమార్‌ యాదవ్‌ పాల్గొన్నారు.

పాలక కమిటీ నియామకం



హనుమంతరావు

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌ మోతీనగర్‌ కో ఆపరేటివ్‌ హౌసింగ్‌ సొసైటీ లిమిటెడ్‌ పాలక కమిటీ పదవీ కాలం గత నెల 30వ తేదీతో ముగిసింది. పర్సన్‌ ఇన్‌చార్జి కమిటీ చైర్మన్‌గా సీహెచ్‌. హనుమంతరావు, సభ్యులుగా బి.ధర్మారావు, జి. వెంకటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, జి.శాలినిరెడ్డిని పీఐసీ కమిటీ సభ్యులుగా నియమించారని డిప్యూటీ రిజిస్ట్రార్‌ ఆఫ్‌ కో ఆపరేటివ్‌ సొసైటీ కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ పదవీ కాలం ఫిబ్రవరి 28, 2025 వరకు ఉంటుందని పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు తల్లిఒడి లాంటిది



మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ వి.రామారావు నగర్‌ కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫాంలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్‌ సూపర్‌ వైజర్‌ అనిత మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు తల్లి ఒడి లాంటిదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ బీసీ సెల్‌ నియోజకవర్గ అధ్యక్షులు నాగుల సత్యం, ఎస్సీ సెల్‌ డివిజన్‌ అధ్యక్షులు ఏ. జ్ఞానేశ్వర్‌, సీనియర్‌ నాయకులు ఆవుల సంజీవ్‌ పటేల్‌, అంగన్‌వాడీ టీచర్లు విజయకుమారి, మాధవి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

చలో బస్‌ భవన్‌కు తరలిన ఉద్యోగులు



మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో నుంచి పలువురు గురువారం చలో బస్‌ భవన్‌కు తరలి వెళ్లారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నాయకులు డిమాండ్‌ చేశారు. ఉద్యోగుల రిక్రూట్‌మెంట్‌ పెంచాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


యూత్‌ కాంగ్రెస్‌ నియోజకవర్గ అధ్యక్షుడిగా సలీం



సలీంను సన్మానిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

మూసాపేట్‌: యూత్‌ కాంగ్రెస్‌ నియోజకవర్గ అధ్యక్షుడిగా మూసాపేట్‌కు చెందిన సలీం ఎన్నికయ్యారు. 22 మంది ఈ పదవికి పోటీ పడగా.. 1250 ఓట్లతో ఆయన గెలుపొందారు. ఈ మేరకు కాంగ్రెస్‌ పార్టీ నాయకత్వం ఎన్నికైనట్లు గురువారం ప్రకటించింది. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకులు మోయిజ్‌, ఆరీఫ్‌, సుల్తాన్‌ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు అందజేత



చెక్కులు అందజేస్తున్న జగదీశ్వర్‌గౌడ్‌, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు

అల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి డివిజన్‌ దీనబంధు కాలనీకి చెందిన బేగరి సరోజ, శివ నగర్‌కు చెందిన తమ్మలి శ్రీనివాస్‌కు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు మంజూరైంది. ఆ చెక్కులను కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావుతో కలిసి కాంగ్రెస్‌ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్‌ గౌడ్‌ గురువారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో దత్తులూరి అశోక్‌, మాచర్ల విష్ణు, రఘు గౌడ్‌, శంకర్‌రావు, పరశురాం, అరుణ్‌, రాహుల్‌ గైక్వాడ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రానికి సుస్తీ!

- వేధిస్తున్న మౌలిక వసతుల కొరత
- మరుగుదొడ్లు లేకపోవటంతో తిప్పలు
- ఆసుపత్రి ఆవరణలో ఏపుగా కలుపు మొక్కలు, చెత్తాచెదారం



పర్వత్‌నగర్‌లోని ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ పర్వత్‌నగర్‌ ప్రభుత్వ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గత ప్రభుత్వంలో సుమారు రూ. 50 లక్షల నిధులతో ఆసుపత్రికి మరమ్మతులు చేపట్టారు. సుమారు రెండు దశాబ్దాల క్రితం పర్వత్‌నగర్‌లో కేంద్రాన్ని నిర్మించారు. 40 బస్తీల ప్రజలు ఈ ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. వసతుల లేమితో పాటు సిబ్బంది కొరత కొట్టొచ్చినట్టు కనబడుతుంది. ఈ ఆసుపత్రి 24 గంటలు పనిచేసి సేవలందించాల్సి ఉంది. కానీ సిబ్బంది కొరతతో వసతులు లేక రోగులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతి రోజు సుమారు 150 నుంచి 200 మంది వరకు వివిధ చికిత్సల కోసం వస్తారు. ఇద్దరు వైద్యులకు గానూ ఒకరే వైద్యులు, అయిదుగురు స్టాఫ్‌ నర్సులకు ఒకరే ఉన్నారు. ల్యాబ్‌ టెక్నీషియన్‌ మూడు నెలల క్రితం వెళ్లిపోవడంతో రక్త పరీక్షలతో పాటు వివిధ పరీక్షలను చేసే వారే కరువయ్యారు. రోగులను వివిధ పరీక్షల నిమిత్తం కొండాపూర్‌ ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నారు. మరుగుదొడ్లకు నీటిసరఫరా లేకపోవడంతో అత్యవసర సమయాల్లో సిబ్బంది, వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రతా సిబ్బంది లేకపోవడంతో రాత్రి వేళల్లో ఆకతాయిల ఆగడాలు అన్నీ ఇన్నీ కావు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న సంపుపై మూతలు సైతం దొంగిలించారు. ఇక్కడ గర్భిణులకు సాధారణ ప్రసవాలు నిర్వహిస్తారు. ఆపరేషన్‌ అవసరమైతే కొండాపూర్‌, నీలోఫర్‌ ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిస్తున్నారు. ఆసుపత్రి ఆవరణ వెనుక గృహ నిర్మాణాల వ్యర్థాలతో పాటు చెత్తా, కలుపు మొక్కలు, గడ్డి పెరగడంతో అపరిశుభ్రంగా మారింది. ఆసుపత్రి చుట్టూ నివసిస్తున్న వారు చెత్తా చెదారాన్ని ఆసుపత్రి ఆవరణలోనే పారవేస్తున్నారు. దోమలు, ఈగలతో ఇబ్బందులు తప్పడం లేదు. ఆసుపత్రి ప్రహరీ గోడ తక్కువ ఎత్తులో ఉండటంతో చీకటి పడితే ఆకతాయిలు ఆసుపత్రి ఆవరణలోనే మద్యం సేవిస్తున్నారు. గతంలో పలుమార్లు పోలీసులకు, సంబంధిత ఉన్నతాధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. హైటెక్‌ సిటీకి కూతవేటు దూరంలోనే ఈ ఆసుపత్రి ఉంది. కానీ సిబ్బంది, మౌలిక వసతుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రిలోని సమస్యలపై అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యలు పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.



ఐరన్‌, కర్రలు, రేకులతో అస్తవ్యస్తంగా ఉన్న ఆసుపత్రి పరిసరాలు



పగిలిన ప్రహరీ



ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్తా చెదారం

యూత్‌ కాంగ్రెస్‌ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా వేణు



పల్లపు వేణు

మోతీనగర్‌: యూత్‌ కాంగ్రెస్‌ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా అల్లాపూర్‌ డివిజన్‌ ఆర్‌కే సొసైటీకి చెందిన పల్లపు వేణు గురువారం ఎన్నికయ్యారు. ఆన్‌లైన్‌ వేదికగా నెల రోజుల పాటు జరిగిన ఓటింగ్‌లో పల్లపు వేణు ఎన్నికయ్యారు. దీంతో వేణు ఎన్నికను ఖరారు చేస్తూ కాంగ్రెస్‌ నాయకత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ.. తనపై విశ్వాసంతో ఆన్‌లైన్‌ ద్వారా ఓటింగ్‌ వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ యువజన కాంగ్రెస్‌ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.

అయ్యప్ప స్వామి పడి పూజ



మూసాపేట: ఆంజనేయ నగర్‌ కాలనీలో గురువారం అయ్యప్ప స్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన (భిక్ష) నిర్వహించారు. అయ్యప్పస్వామి పాటలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది.

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

మోతీనగర్‌: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని విక్రమ్‌ రెడ్డి ఫౌండేషన్‌ చైర్మన్‌ మాణిక్‌ రెడ్డి అన్నారు. మూసాపేట డివిజన్‌ మోతీనగర్‌ ప్రధాన రోడ్డులోని షిరిడీ సాయి బాబా ఆలయ 11వ వార్షికోత్సవాన్ని రెండు రోజుల నుంచి ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం ముగింపు సందర్భంగా సర్వాభిషేకం, అర్చనలు, మధ్యాహ్న హారతిని విక్రమ్‌ రెడ్డి ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహా అన్నదానం, పల్లకీ సేవ, పవళింపు సేవతో ఉత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో విక్రమ్‌ రెడ్డి ఫౌండేషన్‌ ప్రతినిధులు శాలిని, గౌరీ, గోవర్ధన్‌ రెడ్డి, ఆలయ కార్య నిర్వాహణాధికారి జీఏకే కృష్ణ, హేమావతి నగర్‌ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాలు తదితరులు పాల్గొన్నారు.



ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న భక్తులు

విరిగిన బ్రిడ్జి రెయిలింగ్‌ పరిశీలన

బాలానగర్‌: ఫతేనగర్‌ డివిజన్‌ పరిధిలోని నాగార్జున కాలనీ అక్షయ ఎన్‌క్లేవ్‌ అనుసంధానంగా ఉన్న బ్రిడ్జి రెయిలింగ్‌ కూలింది. ఈ విషయాన్ని స్థానికులు కార్పొరేటర్‌ పండాల సతీష్‌గౌడ్‌ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన గురువారం డీఈ శంకర్‌, ఏఈ రంజిత్‌లతో కలిసి సంఘటనా స్థలానికి పరిశీలించారు. కెమికల్‌ వల్ల స్టీల్‌ తుప్పు పట్టినట్లు గుర్తించారు. వెంటనే అంచనాలు సిద్ధం చేసి త్వరలో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్‌ అధ్యక్షులు భిక్షపతి, శశి, కన్నయ్య, సలావుద్దీన్‌, బసవరాజ్‌, శేఖర్‌, సాయినాథ్‌ గౌడ్‌ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

కూకట్‌పల్లి: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌ కేపీహెచ్‌బీ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి విభాగ్‌ కన్వీనర్‌ ఆత్మకూరి శ్రీనాథ్‌ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 75 సంవత్సరాలుగా కళాశాల క్యాంపస్‌ను ఆధారంగా చేసుకొని సంఘం పని చేస్తున్నదన్నారు. కేపీహెచ్‌బీ నూతన కార్యదర్శిగా ఆకాష్‌, నగర సంయుక్త కార్యదర్శులుగా చరణ్‌, జస్వంత్‌, లిఖితలను ఎన్నుకున్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాం అందజేత



యూనిఫాం అందజేస్తున్న కార్పొరేటర్‌ రవీందర్‌ రెడ్డి

బాలానగర్‌: బాలానగర్‌ డివిజన్‌ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంను బాలానగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ ఆవుల రవీందర్‌రెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఐసీడీఎస్‌ సూపర్‌ వైజర్‌ స్వరూప, ఏఎన్‌ఎం రోహిణి, ఇందిరా, అంగన్‌వాడీ టీచర్లు కల్పన, వసంత లక్ష్మి, జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.

సీపీఎం వాల్‌పోస్టర్‌ ఆవిష్కరణ



కూకట్‌పల్లి: నిజాంపేట్‌ మున్సిపల్‌ కార్పొరేషన్‌ ప్రగతినగర్‌ లీలా సుందరయ్య ఫంక్షన్‌ హాల్‌లో ఈ నెల 7,8 తేదీల్లో సీపీఎం జిల్లా మహాసభలు జరుగనున్నాయి. మహాసభల వాల్‌పోస్టర్‌ను గురువారం కేపీహెచ్‌బీ కాలనీ రమ్యా గ్రౌండ్‌ వద్ద ఆవిష్కరించారు. 7న జరిగే ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకుడు కె. కృష్ణ నాయక్‌, నాయకులు శివకుమార్‌, చిరంజీవి, గోపాల్‌ మంగ్యా, కృష్ణ, బాలు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన బండి రమేష్‌

కూకట్‌పల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ కార్యకర్త బాబ్జీరావును గురువారం కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై రాందేవ్‌రావ్‌ ఆసుపత్రి సీఈఓ యోబును అడిగి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితి లేదని వైద్యులు ఆయనకు తెలిపారు. ఆయన వెంట సీనియర్‌ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివచౌదరి, బచ్చు మల్లి, రమణ, మధు, నళినికాంత్‌, సంధ్య తదితరులు ఉన్నారు.

పట్టపగలే విద్యుత్‌ వెలుగులు

మూసాపేట: ఫతేనగర్‌ డివిజన్‌ పరిధిలోని పలు ప్రాంతాల్లో పట్టపగలే విద్యుత్‌ లైట్లు వెలుగుతున్నాయి. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇదే ప్రాంతంలో పలు విద్యుత్‌ స్తంభాల వద్ద రాత్రి వేళల్లో లైట్లు వెలగటం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. చీకట్లో నడిచేందుకు ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నామని తెలిపారు. కొన్ని రోజులుగా ఈ సమస్య ఉందని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



యూత్‌ కాంగ్రెస్‌ ఎన్నికల్లో గెలుపొందిన వారికి సత్కారం



గెలుపొందిన వారితో శేరి సతీష్‌ రెడ్డి తదితరులు

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్‌ ఎన్నికల్లో నియోజకవర్గ యువజన కాంగ్రెస్‌ అధ్యక్షుడిగా ఎండీ సలీం గెలుపొందారు. ఆరీఫ్‌ వైస్‌ ప్రెసిడెంట్‌గా, జిల్లా సెక్రటరీగా కృష్ణ గెలుపొందారు. వారిని గురురవారం శేరి సతీష్‌ రెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సునీల్‌ యాదవ్‌, కృష్ణ రాజ్‌, మోయిజ్‌, చంద్రశేఖర్‌, రాహూఫ్‌ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో కార్పొరేటర్‌ సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్‌ సబిహా బేగం

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ సబిహా బేగం, మైనార్టీ సెల్‌ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌ గౌసుద్దీన్‌ వివేకానందనగర్‌ వార్డు కార్యాలయంలో విద్యుత్‌, ఇంజనీరింగ్‌, జలమండలి, శానిటేషన్‌, జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్‌, వీధి లైట్లు తదితర విభాగాల అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ సబిహా బేగం మాట్లాడుతూ.. బస్తీ, కాలనీల్లోని సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈ శంకర్‌, ఏఈ రంజిత్‌, సీపీడీసీఎల్‌ ఏఈ రాజేష్‌, శ్రీనివాస్‌, వినాయక్‌రావు, డివిజన్‌ కో ఆర్డినేటర్‌ వీరారెడ్డి, జాహెద్‌ షరీఫ్‌ బాబా, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్‌ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం 24 మందికి రూ.9.79 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలు కార్పొరేట్‌ స్థాయి వైద్యం చేయించుకోవచ్చన్నారు.



సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు



ఆధార్‌ సెంటర్‌ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్‌ ముద్దం నరసింహ యాదవ్‌, నిర్వాహకులు

ఆధార్‌ సెంటర్‌ ప్రారంభం

ఓల్డ్‌బోయిన్‌పల్లి: డివిజన్‌లోని రామకృష్ణ హైస్కూల్‌లో ఆధార్‌ సెంటర్‌ను కార్పొరేటర్‌ ముద్దం నరసింహ యాదవ్‌ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధార్‌ నమోదు, పేరు మార్పు తదితర సేవలను ఈ కేంద్రంలో చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కర్రె జంగయ్య, సయ్యద్‌ ఇజాజ్‌, ఇర్ఫాన్‌, హరినాథ్‌, మల్లేష్‌ యాదవ్‌, బుర్రి యాదగిరి, ఆధార్‌ సెంటర్‌ నిర్వాహకులు హైమత్‌ పటేల్‌, షకీల్‌, హైమద్‌ పాల్గొన్నారు.

వెస్లీ టీచర్స్‌ కాలనీలో 32 సీసీ కెమెరాలు ప్రారంభం



కార్పొరేటర్‌ నరసింహయాదవ్‌తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న నార్త్‌జోన్‌ డీసీపీ

ఓల్డ్‌బోయిన్‌పల్లి: వెస్లీ టీచర్స్‌ కాలనీలో కార్పొరేటర్‌ సొంత నిధులతో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను కార్పొరేటర్‌ ముద్దం నరసింహయాదవ్‌తో కలిసి నార్త్‌జోన్‌ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్‌ గురువారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్‌ ఇన్‌స్పెక్టర్‌ లక్ష్మీనారాయణ రెడ్డి, క్రైమ్‌ సీఐ సుందర్‌నాయక్‌, ఎస్‌ఐ శివకుమార్‌, బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు జంగయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాక

కేపీహెచ్‌బీకాలనీ: అంబేడ్కర్‌ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించే కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరుకానున్నారు. ఈ మేరకు గురువారం జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌ డా. కె. వెంకటేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా అంబేడ్కర్‌, జవహర్‌లాల్‌ నెహ్రూ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని, అనంతరం జేఎన్‌టీయూలోని జేఎన్‌ ఆడిటోరియంలో ఉదయం 11.30 గంటలకు జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.